సంక్షేమం కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయాలి

వీరపునాయునిపల్లె : రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పాలనకు ఓటెయ్యాలని కమలాపురం ఎమ్మెల్యే పోచంరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మండలంలోని గంగిరెడ్డిపల్లె, మిట్టపల్లె గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రస్తుతం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి గురించి వివరించడంతో పాటు రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో మీ అమూల్యమైన రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉండాలన్న సంకల్పంతో అహర్నిశలు కృషి చేసే వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగాలన్నదే ఆయన ధ్యేయమని అందుకే ఏ పథకం చేపట్టినా మహిళల పేరుతో అందించడం జరుగుతోందన్నారు.

అన్ని వర్గాల వారికి సమ న్యాయం చేయాలన్నదే ముఖ్యమంత్రి జగన్ సంకల్పమన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన ఘనత చంద్రబాబునాయుడుదేనన్నారు. ఇచ్చిన హామీని 100 శాతం అమలు చేయాలన్నదే జగన్‌మోహన్‌రెడ్డి ఆశయమన్నారు. అనంతరం ఎస్సీ కాలనీలోని చర్చిలో ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనింగ్ డైరెక్టర్ వీరప్రతాప్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి, మాజీ ఎంపీటీసీ రవి, స్థానిక నాయకులు చైతన్యకుమార్‌రెడ్డి, నారాయణరెడ్డి, సుధాకర్‌రెడ్డి, ప్రతాప్ యాదవ్, శ్రీనివాసుల్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, తులసీశ్వర్‌రెడ్డి, దస్తగిరి, గంగిరెడ్డి, ఈశ్వరయ్య, నరేష్, గంగాధర, మోహన్‌రెడ్డి, ఎరికలన్న తదితరులు పాల్గొన్నారు.



వీఎన్‌పల్లె : మహిళతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

కొండాపురంలో..

కొండాపురం : రాష్ట్రంలో అభివృద్ధితో పాటు సంక్షేమం కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయాలని జమ్మలమడుగు ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని లావనూరు, చెన్నమనేనిపల్లె, దొంకుపల్లె గ్రామాల్లో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలోనే సీఎం వైఎస్ జగనన్న వృద్ధాప్య పింఛన్ రూ.3 వేలు ఇస్తున్నారని ఇతర రాష్ట్రాలలో ఎక్కడ ఇంత పింఛన్ ఇవ్వలేదన్నారు.

టీడీపీ నాయకులు అవదులు లేని హామీలను మీ ముందుకు తీసుకుని వస్తున్నారని గతంలో మాదిరిగా ఎవరు మోసపోవద్దని ప్రజలకు ఆయన సూచించారు. మీ బిడ్డ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఎదుర్కోలేక టీడీపీ రెండు పార్టీలతో పొత్తు పెటుకుని మీ ముందుకు వస్తున్నారన్నారు. జమ్మలమడుగు ఎమ్మెల్యే అభ్యర్థిగా నాకు, కడప ఎంపీ అభ్యర్థిగా వైఎస్ అవినాష్‌రెడ్డికి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. కార్యక్రమంలో జమ్మలమడుగు పరిశీలకుడు సంబటూరు ప్రసాద్‌రెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ నాయకుడు చింతరాజారెడ్డి, రాష్ట్ర కనీస వేతనాల సలహా కమిటీ చైర్మన్ ఒంటిద్దు రఘునాథ్‌రెడ్డి, మండల కన్వీనర్ జగదీశ్వర్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, పరమేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ప్రజలను ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి

సెలవు దినాల్లోనూ బిల్లులు చెల్లించవచ్చు

గోపవరం: ఈ నెల 31న ఆదివారం సెలవు దినం రోజు కూడా విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చని ఏపీఎస్‌పీడీసీఎల్ ఏఈ చిన్నయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారుల సౌకర్యం కోసం సెలవు దినం కూడా విద్యుత్ బిల్లుల వసూలు కేంద్రాలు యథావిధిగా పనిచేస్తున్నాయన్నారు. వినియోగదారులు తమ బిల్లులను చెల్లించి సంస్థ ఆర్థిక పురోగతికి తోడ్పడాలని కోరారు.

ఓటు వేయడం మన బాధ్యత

గోపవరం: ప్రతిఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలని గోపవరం పంచాయతీ కార్యదర్శి, బూత్ లెవల్ అధికారి ఎస్.విజయకుమార్ సూచించారు. శుక్రవారం పెద్ద గోపవరంలో ఓటర్లకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడంతో పాటు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు వేయడం అందరి బాధ్యత అని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లలేని వృద్ధులు ఇంటి నుంచే ఓటు వేసే సదుపాయాన్ని ఎన్నికల కమిషన్ కల్పించిందన్నారు. ఓటు ప్రాముఖ్యతను వివరించారు. స్వచ్ఛందంగా పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటుహక్కు వినియోగించుకోవాలని కోరారు.

క్లుప్తంగా

ఘనంగా మండల పూజ



ప్రత్యేక అలంకరణలో సీతారామలక్ష్మణ సమేత ఆంజనేయస్వామి

వేముల : పెర్నపాడు గ్రామంలోని శ్రీ రామాలయంలో శుక్రవారం మండలపూజ వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామంలో రూ.1.50 కోట్లతో నూతనంగా శ్రీ రామాలయం నిర్మించారు. ఈ ఆలయంలో ఫిబ్రవరి 20వ తేదీన సీతా రామలక్ష్మణసమేత ఆంజనేయస్వామి విగ్రహాలను ప్రతిష్ఠించారు. విగ్రహాలను ప్రతిష్ఠించి 41 రోజులు కావడంతో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి నాగెళ్ల సాంబశివారెడ్డి, మండల కన్వీనర్ నాగెళ్ల సత్యప్రభావతమ్మ, మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల పూజ సందర్భంగా పురోహితులు హోమం నిర్వహించి పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

రేపటి నుంచి ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ఎన్నికల ప్రచారం

సింహాద్రిపురం : ఈనెల 31వ తేదీన ఆదివారం నుంచి కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి శ్రీకాంత్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 5 గంటలకు భానుకోట శైవక్షేత్రంలో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. అనంతరం అహోబిలాపురం, రావులకొలను గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల పరిశీలకులు వీరశివారెడ్డి పాల్గొంటారన్నారు. మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఈ ఎన్నికల ప్రచారంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

అధ్యాపకుడికి డాక్టరేట్



సి.వెంకటసుబ్బయ్య

చింతకొమ్మదిన్నె : అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతిగా పనిచేస్తున్న సి.వెంకటసుబ్బయ్యకు వేలూరు లోని వీఐటీ విశ్వవిద్యాలయం డాక్టరేట్ అందించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్‌రెడ్డి తెలిపారు. వేలూరు వీఐటీ విశ్వవిద్యాలయ ఆచార్యులు డాక్టర్ కె.గోవింద్ పర్యవేక్షణలో ఇన్వెస్టింగ్ ది నెట్ వర్క్ పర్ఫార్మెన్స్ బై ఏ వ్యాల్యువేటింగ్ మల్టీ కాన్స్టంట్ ఫర్ వీలైబుల్ క్వాలిటీ ఆఫ్ సరీ ్వసింగ్ రొటేట్ ఇన్ మొబైల్ హార్డ్ హాక్ నెట్వర్క్ ఫర్ హెల్త్ కేర్ సిస్టం అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను గౌరవ డాక్టరేట్ లభించిందని ఆయన తెలిపారు.

ముస్లింలకు రంజాన్ తోఫా



రంజాన్ తోఫాను అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్

పులివెందుల టౌన్ : పట్టణంలోని స్థానిక జెండామానువీధిలోని జామియా మసీదులో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ ముస్లింలకు శుక్రవారం రంజాన్‌తోఫాను అందజేశారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని 70 పేద ముస్లిం కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. అనంతరం రంజాన్ తోఫాను పేద ముస్లింలకు అందజేశారు. జేసీఎస్ ఇన్‌చార్జి పార్నపల్లి కిశోర్, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు ఖాదర్‌వలి, షఫీ, నూరు, ఖలీల్, సలాం, డొనాల్డ్ సాదిక్, తదితరులు పాల్గొన్నారు.

పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ ఎంతో ప్రయోజనం



శిక్షణ తరగతులను ప్రారంభించిన ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి

పులివెందుల టౌన్ : పాలిసెట్, ఏపీఆర్జేసీ ప్రవేశ పరీక్షలకు ఉచిత విద్య ఉపాధ్యాయుల శిక్షణ ఎంతో తోడ్పాటును అందిస్తుందని ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల (మెయిన్)లో ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం సహకారంతో స్నేహిత అమృతహస్తం సేవాసమితి ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో 10వ తరగతి పరీక్షలు రాసి ఉన్నత చదువుల కొరకు ప్రవేశ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కొరకు పాలిసెట్, ఏపీఆర్జేసీ ప్రవేశాలకు 14 ఏళ్లుగా నిర్వహిస్తున్న ఉచిత శిక్షణను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులు పోటీతత్వం అలవరచుకుని మంచి ర్యాంకులు సాధించి పోటీ పరీక్షలలో రాణించాలన్నారు. కార్యక్రమంలో ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం, జిల్లా సైన్స్ అధికారి మహేశ్వరరెడ్డి, సేవాసమితి అధ్యక్షుడు రాజు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పాలన కోసం జగనన్నకే ఓటేయండి



కమలాపురం 3వ వార్డులో ప్రచారం చేస్తున్న డాక్టర్ రమ్యతారెడ్డి

కమలాపురం : దేశంలో ఎక్కడాలేని విధంగా అమలవుతున్న సంక్షేమ పాలన కోసం జగనన్న ఫ్యాన్ గుర్తుకే ఓటేయాలని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి కుమార్తె డాక్టర్ రమ్యతారెడ్డి ప్రజలను కోరారు. శుక్రవారం కమలాపురం పట్టణంలోని 3వ కౌన్సిల్ వార్డులో ఆమె ఇంటింటికి తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఆమె రాకను పురస్కరించుకుని మహిళలు హారతులు పడుతూ స్వాగతం పలికారు. ఆమె ప్రతి ఇంటి వెళ్లి ఈ ఐదేళ్లలో రాష్ట్రంలో జగనన్న, నియోజకవర్గంలో తన తండ్రి రవీంద్రనాథ్ రెడ్డి చేపట్టిన అభివృద్ధి-సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. గతంలో ఎన్నడూలేని విధంగా రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెట్టిందన్నారు. సంక్షేమ పాలన కొనసాగాలంటే మరొక్కసారి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి జగనన్నను సీఎంగా గెలుపించుకోవాలని పిలుపునిచ్చారు. త్వరలో జరిగే సాధారణ ఎన్నికల్లో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వైఎస్ అవినాష్‌రెడ్డి, పోచిమరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డిలను ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు ఇస్మాయిల్, ఖాద్రి, ఇర్ఫాన్, గంగాధర్‌రెడ్డి, సాదిక్, శ్రీనివాసరెడ్డి, వంశీధర్‌రెడ్డి, సునీల్‌రెడ్డి, నిఖిల్‌రెడ్డి, మస్తానయ్య, దేవదానం, కొండారెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, గఫార్, జావీద్, ఖాజా హుసేన్, గౌస్ మోహిన్, సతీష్‌రెడ్డి, చెన్నకేశవరెడ్డి, గండి భాస్కర్, పుత్తా మధు, నాగేంద్రారెడ్డి, కృష్ణారెడ్డి, రాజారెడ్డి, సత్యంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రేపు ప్రముఖ వైద్య నిపుణులు రాక

పులివెందుల : పట్టణంలోని స్థానిక భాకరాపురంలో ఉన్న దినేష్ మెడికల్ సెంటర్(గంగిరెడ్డి ఆసుపత్రి)లో ఆదివారం ప్రముఖ వైద్య నిపుణులు రానున్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. ప్రముఖ న్యూరోసర్జన్ డాక్టర్ క్రాంతికుమార్ మెదడు, వెన్నముక, నరాలు, తిమ్మిర్లు వంటి ఒళ్లునొప్పులకు చికిత్స అందిస్తారన్నారు.

ప్రముఖ కిడ్నీ వైద్యనిపుణులు డాక్టర్ దినేష్‌కుమార్‌రెడ్డి కిడ్నీలో రాళ్లు, కిడ్నీవాపు, కిడ్నీ గడ్డలు, కిడ్నీ, యూరిన్ ఇన్‌ఫెక్షన్, మూత్ర సమస్యలు, ప్రోస్టేట్ గ్రంధి సమస్యలు, అంగ సమస్యలు, చిన్నపిల్లల అంగము, చిన్నపిల్లల గజ్జలలో వాపు, బీజము సమస్యలు, సెక్స్ సమస్యలు, పిల్లలు పుట్టకపోవడం వంటి సమస్యలకు చికిత్స అందిస్తారన్నారు. అలాగే కర్నూలు విశ్వభారతి ఆసుపత్రి నుంచి ప్రముఖ గుండె జబ్బుల వైద్య నిపుణులు డాక్టర్ హితేష్‌రెడ్డి గుండె జబ్బుల సంబంధిత వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు వైద్య చికిత్సలు అందిస్తారని, ఈ అవకాశాన్ని పులివెందుల ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9963170177, 08568286189 అనే ఫోన్ నెంబర్లకు సంప్రదించాలన్నారు.

అసత్య ఆరోపణలు మానుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీటీసీ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్, తదితరులు

వేంపల్లె : టీడీపీ నాయకులు ఇప్పటికైనా అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని జడ్పీటీసీ ఎం. రవికుమార్‌రెడ్డి, వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ చంద్రఓబుల్‌రెడ్డిలు హితవు పలికారు. శుక్రవారం స్థానిక వైఎస్సార్సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈనెల 27న సీఎం జగన్ ప్రారంభించిన మేమంతా సిద్ధం బస్సుయాత్రకు జనాలు లేరని టీడీపీ నాయకులు ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. వేంపల్లెలో యాత్ర వచ్చేసరికి ఇంటలిజెన్స్ నివేదిక ప్రకారం దాదాపు 12 వేల మంది జనాలు వచ్చినట్లు తెలిపారు.

దళితులకు అన్యాయం జరిగిందని సీఎం, ఎంపీలు క్షమాపణలు చెప్పాలని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఎవరైనా ఎస్సీ కులంలో పుడతారా? అని దళితులను కించపరిచిన వ్యక్తి టీడీపీ అధినేత చంద్రబాబే అన్నారు. కళ్లముందే ఇంత అభివృద్ధి జరుగుతున్నప్పటికీ టీడీపీ నాయకులకు కానరాకపోవడం దురదృష్టకరమన్నారు. రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా కొంత మేరకు వ్యాపారస్తులకు ఇబ్బందులు తలెత్తడం వాస్తవమేనని, దాన్ని భూతద్దంలో పెట్టి చూపించడం టీడీపీ నాయకులకు పరిపాటిగా మారిందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మిగాయత్రి, హజ్‌హౌస్ కమిటీ డైరెక్టర్ మునీర్, ఏపీ సివిల్‌సప్లై డైరెక్టర్ షబ్బీర్, మండల ఎస్సీ కన్వీనర్ జయరాములు, మైనార్టీ ప్రధాన కార్యదర్శి నిసార్‌బాషా, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

అన్నిదానాల కన్నా రక్తదానం గొప్పది



రక్తదానం చేస్తున్న యువకులను అభినందిస్తున్న ఎస్‌వీ సతీష్‌కుమార్‌రెడ్డి, తదితరులు

వేంపల్లె : నేటి సమాజంలో అన్ని దానాలకన్నా రక్తదానం ఎంతో గొప్పదని శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ ఎస్‌వీ సతీష్‌కుమార్‌రెడ్డి, జడ్పీటీసీ ఎం.రవికుమార్‌రెడ్డి, వైఎస్సార్సీపీ కన్వీనర్ చంద్ర ఓబుల్‌రెడ్డిలు తెలిపారు. శుక్రవారం స్థానిక ఆర్ఎంఎస్ వీధిలో ఖాన్‌కారిస్తా, బోగా పార్వతమ్మ ఛారిటబుల్ సంస్థ ఆధ్వర్యంలో మెగా వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఆ సంస్థల సభ్యుల సహకారంతో దాదాపు 120 మంది యువకులు ముందుకు వచ్చి రక్తదానం చేశారు. యువత రక్తదానం చేసేందుకు ముందుకు రావడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో ఏపీ సివిల్‌సప్లై డైరెక్టర్ షబ్బీర్‌వలి, హజ్‌కమిటీ డైరెక్టర్ మునీర్, మానవత చైర్మన్ చక్రపాణిరెడ్డి, షాదీఖాన కమిటీ చైర్మన్ షేక్షావలి ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

తప్పులు చేస్తూ.. మాపై నిందాలా

బ్రహ్మంగారిమఠం: వీరభోగ వసంత వేంకటేశ్వర స్వామి మరణానంతరం ఆయన రెండవ భార్య మారుతీ మహాలక్ష్మమ్మ తమపై నిందలు వేయడం ఆశ్చర్యంగా ఉందని వసంత వేంకటేశ్వరస్వామి మొదటి భార్య పెద్ద కుమారుడు వెంకటాద్రిస్వామి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం బి.మఠంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మఠాధిపతి శివైక్యం చెందితే ఆయన స్థానంలో ఆనవాయితీగా పెద్ద కుమారుడిని మఠాధిపతి చేయాలి. మా తల్లి మృతి చెందడంతో మా నాన్న మఠాధిపతి పదవి కోసం రెండవ వివాహం చేసుకున్నారు. రెండవ భార్యకు ఇద్దరు కుమారులు ఉన్నారు. మఠాధిపతి మరణానంతరం ఆ పదవి నాకు దక్కాలి. అయితే మా చిన్నమ్మ ఆమె మొదటి కుమారుడు మైనర్ అయినా వీలునామా ప్రకారం తన కుమారుడే తదుపరి మఠాధిపతి అని ప్రచారం చేస్తున్నారు. ఎండోమెంట్ అధికారులు, కందిమల్లాయ్యపల్లె గ్రామస్తులు, వివిధ మఠాలకు చెందిన పీఠాధిపతులు, ప్రజాప్రతినిధులు చెబుతున్నా పంటించుకోకుండా ఆమె హైకోర్టును ఆశ్రయించారు. మేము కూడా ఎండోమెంట్, ధార్మిక పరిషత్ విధాలను అనుసరించి కోర్టులో పిటిషన్ దాఖలు చేశాం. మఠాధిపతి నియామక వ్యవహారంపై కోర్టులో వాదనలు జరుగుతున్నాయి. దీంతో ఏసీ స్థాయి అధికారిని దేవాదాయశాఖ బి.మఠంకు పిట్‌పర్సన్‌గా నియమించడంతో పాలనా వ్యవహారాలు జరుగుతున్నాయి. అని వెంకటాద్రిస్వామి తెలిపారు.

ఆరోపణలు చేయడం సరికాదు

మఠాధిపతి లేకుండా మహానివేదన మందిరంలో ఎవరూ ఉండకూడదని 1968లో ఎండోమెంట్‌కు మా పూర్వీకులకు జరిగిన జిల్లా కోర్టు వాదనలు జరిగాయని వెంకటాద్రిస్వామి తెలిపారు. మఠాధిపతి నియామకం వరకు మహానివేదనమందిరంలో ఎవరూ ఉండకూడదని, అక్కడ ఉన్నవారు ఖాళీ చేయాలని కోర్టు తీర్పు ఇచ్చిందని పేర్కొన్నారు.

అభివృద్ధి ప్రదాతకు అండగా నిలుద్దాం

చెన్నూరు : సంక్షేమ, అభివృద్ధి ప్రదాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు ఆశీర్వదించాలని చింతకొమ్మదిన్నె జెడ్పీటీసీ పోచంరెడ్డి నరేన్ రామాంజులురెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని రామనపల్లెలో ఆయన నాయకులు, కార్యకర్తలతో కలసి ఇంటింటికి వెళ్లి కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి, ఎంపీ అవినాష్‌రెడ్డిలను ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కమలాపురం నియోజకవర్గాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేసి ప్రజలందరికి అందుబాటులో ఉంటూ వారికి ఏ సమస్య వచ్చినా తీరుస్తున్న వారిని ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో మూడవసారి గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో టీటీడీ బోర్డు మెంబర్ మాసిమబాబు, ఎంపీపీ చీర్ల సురేష్‌యాదవ్, సర్పంచ్ స్వప్న దీపిక, తొగట వీరక్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ విజయలక్ష్మి, జేసీఎస్ టౌన్ కన్వీనర్ శ్రీనివాసరాజు, సొసైటీ అధ్యక్షుడు అల్లి శ్రీరామమూర్తి, వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి సాయికుమార్‌రెడ్డి, నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న జెడ్పీటీసీ నరేన్ రామాంజులురెడ్డి

నేటి నుంచి జ్యోతి ఉత్సవాలు

వల్లూరు : మండలంలోని వెంకటాపురం వీవర్స్ కాలనీలో వెలసిన చౌడేశ్వరిదేవి జ్యోతి ఉత్సవాలు శనివారం నుంచి ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. తొగట వీరక్షత్రియుల ఆధ్వర్యంలో నిర్వహించే ఈ జ్యోతి ఉత్సవాలలో గ్రామోత్సవం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందన్నారు. శనివారం ఉదయం చౌడేశ్వరీదేవి అమ్మవారికి జలాభిషేకం నిర్వహిస్తారు. గ్రామ దేవత వద్ద చల్ల కార్యక్రమం జరుగుతుంది. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు, భజనలు నిర్వహిస్తారు. సాయంత్రం బిందె సేవ జరుగుతుంది. రాత్రి జ్యోతులతో జ్యోతి ఉత్సవం, అమ్మవారి గ్రామోత్సవాలను నిర్వహిస్తారు. ఆదివారం ఉదయం జ్యోతులను ఆర్పుట, బలి దానాలు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు.



చౌడేశ్వరిదేవి అమ్మవారి మూల విరాట్

రేపు దుగ్గాయపల్లెలో..

ఆదివారం దుగ్గాయపల్లెలోని శ్రీ చౌడేశ్వరీదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. రాత్రికి జ్యోతి ఉత్సవాలు, అమ్మవారి గ్రామోత్సవం జరుగుతుందని తెలిపారు. సోమవారం ఉదయం జ్యోతులను ఆర్పుట, బలి దానాలు జరుగుతాయి. మండలంలోని పలు గ్రామాలలో ఆదివారం జాతర జరగనుంది. ఇందులో భాగంగా గ్రామ దేవతల ఆలయాలను ముస్తాబు చేస్తున్నారు.

ప్రత్యేక బస్సు సర్వీసు..

జాతరను పురస్కరించుకుని ప్రజల కోరిక మేరకు ఆది, సోమ వారాలలో కడప నుంచి పెద్దపుత్త వరకు ఏపీఎస్ ఆర్టీసీ ప్రత్యేక బస్సు సర్వీసును నడుపుతున్నట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఈ బస్సు కడపలో ఉదయం 8:30 గంటలకు, మధ్యాహ్నం 11:30 గంటలకు, సాయంత్రం 5:30 గంటలకు బయలు దేరుతుందని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ముగిసిన వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

బద్వేలు అర్బన్: మండల పరిధిలోని అనంతరాజపురం పంచాయతీ లక్ష్మీపాళెం గ్రామంలోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారంతో ముగిశాయి. 11 రోజుల పాటు వైభవంగా జరిగిన బ్రహ్మోత్సవాల్లో చివరి రోజు స్వామివారిని రంగనాయకుల అలంకారంలో అలంకరించి పూలంగిసేవ నిర్వహించారు. ఈ వేడుకల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు భరద్వాజ్, ఆలయ కమిటీ చైర్మన్ మెంటా అశోక్‌కుమార్, ఉత్సవ కమిటీ సభ్యులు కామసముద్రం హర్షబాబు, మెంటా చంద్రయ్య, పెద్ద వీరయ్య, రమణమ్మ, లక్షుమ్మ, సుబ్బయ్య, వెంకటసుబ్బమ్మ, చిన్నగురవయ్య, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.



స్వామివారికి పూలంగిసేవ నిర్వహిస్తున్న దృశ్యం

ముస్లింలకు రిజర్వేషన్లు కొనసాగాలంటే వైఎస్సార్‌సీపీ రావాలి

జమ్మలమడుగు : రాష్ట్రంలో ముస్లింలకు రిజర్వేషన్లు కొనసాగాలంటే తిరిగి అధికారంలోకి వైఎస్సార్‌సీపీ రావాలని హజ్ కమిటీ చైర్మన్ బద్వేలు గౌస్‌లాజం తెలిపారు. శుక్రవారం జామియా మసీదు పీఠాధిపతి సయ్యద్‌షా సాదిక్‌పాషా ఖాద్రీ, ఆస్థానయే గౌసియా పీఠాధిపతి సయ్యద్‌షా గౌస్‌పీరా ఖాద్రీలను కలసి అనంతరం కరపత్రాలను పంపిణీ చేసి మాట్లాడారు. ముస్లిం మైనార్టీలకు అసరాగా నిలవడంతోపాటు, రాజకీయంగా శాసనసభలో మైనార్టీలకు అవకాశం కల్పించిన ఏకైక నేత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. స్థానిక ముస్లింలను కలిసి వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలపాలంటూ విన్నవించారు. 2014–2019 వరకు ఐదు సంవత్సరాల పాలనలో టీడీపీ ముస్లిం మైనార్టీల సంక్షేమం కోసం కేవలం రూ.2,665 కోట్లు ఖర్చుచేస్తే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఐదు సంవత్సరాలలో రూ.23,167,93 కోట్లు ఖర్చుచేశారన్నారు. రాష్ట్రంలో హజ్ చేసే 3529 మంది యాత్రికులకు రూ.19.54 కోట్లు ఖర్చుచేశారన్నారు. మసీదులో సేవలందించే ఇమాంలకు, మౌజన్‌లకు ప్రతినెల గౌరవ వేతం కింద రూ.346 కోట్లు ఖర్చు చేశారన్నారు.

ఘనంగా గుడ్‌ఫ్రై డే వేడుకలు



పులివెందులలో శిలువను మోస్తున్న క్రైస్తవ సోదరులు



కమలాపురంలో శిలువ మోస్తున్న సీఎస్‌ఐ చర్చి యువకుడు



వల్లూరు : శిలువ గ్రామోత్సవంలో శిలువను మోస్తున్న భక్తులు



చెన్నూరులో శిలువయాగం దృశ్యం

పులివెందుల టౌన్ : గుడ్ ఫ్రై డే సందర్భంగా శుక్రవారం చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. యేసు క్రీస్తు వృత్తాంతమును ఫాస్టర్లు వివరించారు. పాపులను రక్షించేందుకు ప్రాణత్యాగం చేశారన్నారు. స్థానిక సీఎస్ఐ చర్చిలో ఫాస్టర్ రెవరెండ్ ఆనందరావు యేసు క్రీస్తు గురించి వివరిస్తూ ప్రార్థ నలు చేశారు. పట్టణంలోని ఆర్‌సీఎం చర్చి, రాక్‌చర్చి, బేతేలు చర్చి, సాలేము ప్రార్థనా మందిరం, క్యాథలిక్, హోసన్న తదితర ప్రార్థన మందిరాల్లో క్రైస్తవ సోదరులు, సోదరీమనులు భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. ఉపవాసదీక్షలు చేసి ఆరాధించారు. రోమన్ క్యాథలిక్ చర్చి ఫాస్టర్ ఎన్.ప్రకాష్ ఆధ్వర్యంలో సిలువయాగం నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ చిన్నప్ప, చర్చి సంఘ పెద్దలు, సిస్టర్లు పాల్గొన్నారు. ఆర్‌సీఎం చర్చి ప్రాంగణంలో మార్కెట్ యార్డు చైర్మన్ చిన్నప్ప అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే మండలంలోని తుమ్మలపల్లె, నల్లపురెడ్డిపల్లె, కొత్తపల్లె, ఎర్రిపల్లి గ్రామాల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

కమలాపురం : మండలంలోని కమలాపురం, పెద్ద చెప్పలి, రామచంద్రాపురం, చదిపిరాళ్ల, సంబటూరు, కోగటం, గంగవరం, విభరాపురం తదితర గ్రామాలలో క్రైస్తవులు భక్తి శ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలు నిర్వహించుకున్నారు. పట్టణంలో వెలసిన ఆర్‌సీఎం, సీఎస్ఐ, టీసీసీ టౌన్ చర్చి, రొహెబోతు, మన్నా, యెరూషలేము, టౌన్ చర్చి (రాంనగర్) తదితర చర్చిలలో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఆర్‌సీఎం చర్చి ఫాస్టర్ ఆధ్వర్యంలో శిలువ యాగం చేశారు. అనంతరం పిల్లా పెద్దలు క్రీస్తును స్మరించుకుంటూ స్తుతి గీతాలు ఆలపిస్తూ క్రీస్తు తన్మయత్వంలో గడిపారు.

ఎర్రగుంట్ల : మండల పరిధిలోని అన్ని చర్చిలలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. క్రీస్తు శిలువ మీద ఏడు మాటలు పలికారు.

చెన్నూరు: ఈ లోకంలో ఏసుక్రీస్తు తన సిలువ మరణం ద్వారా మానవాళికి రక్షణ మార్గం చూపించారని స్థానిక ఫాదర్ పీటర్ ప్రభాకర్ అన్నారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా ఆయన క్రైస్తవ సోదరులకు, ఏసు క్రీస్తు యొక్క సందేశాన్ని తెలియజేశారు. అనంతరం క్రీస్తు సిలువ యాగాన్ని యువకులు ప్రారంభించారు.

వల్లూరు : మండలంలో క్రైస్తవులు శుక్రవారం గుడ్ ఫ్రైడేను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చిలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పైడికాలువలోని ఆర్‌సీఎం చర్చిలో ఫాదర్ చిన్నప్ప ఆధ్వర్యంలో శిలువ మార్గం కార్యక్రమాన్ని నిర్వహించారు. వల్లూరు, గణేష్‌పురం, లేబాక, బాలుగారిపల్లె, కుమ్మెటెన్ జోషి నగర్, కుమారునిపల్లె తదితర గ్రామాలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉత్తయ్య, క్రైస్తవ పెద్దలు, విశ్వాసులు పాల్గొన్నారు.